మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD — తెలుగు దిన పత్రిక — RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | సోమవారం | 14-07-2025 | సంపుటి : 14 | సంచిక :38 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Monday | 14-07-2025 | Volume :14 | Issue:38 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలుకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# కాల్పుల ఘటన..

## తీన్మార్ మల్లన్నపై డీజీపీకి ఎమ్మెల్సీ కవిత ఫిర్యాదు!





బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డీజీపీ ఆఫీస్‌కు వెళ్లి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌పై ఫిర్యాదు చేశారు. తనపై అనుచిత వ్యాఖ్యలు చేసి, జాగృతి కార్యకర్తలపై దాడి చేయించి, కాల్పులు చేయించిన ఘటనపై ఆమె ఈ ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. కంప్లైయింట్ ఇచ్చిన తర్వాత కవిత మీడియాతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ.. "నా పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్న మీద కంప్లైంట్ చెయ్యడానికి డీజీపీ గారి ఆఫీసుకు వచ్చాను. మా జాగృతి కార్యకర్తలపై దాడి చేయించింది తీన్మార్ మల్లన్ననా? లేక ప్రభుత్వమా? అనేది తెలియాలి. దీని మీద సమగ్ర విచారణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఇవాళ ఇంత పెద్ద సంఘటన జరుగుతుంటే డీజీపీ ఆఫీస్‌కి రాకపోవడం అంటే దీని వెనక ప్రభుత్వం కూడా ఉందని మేం అనుకోవాల్సి వస్తుంది. అసలు తీన్మార్ మల్లన్న గన్‌మెన్స్ ఎందుకు షూట్ చెయ్యాల్సి వచ్చిందనేది తెలియాలి. మల్లన్న ఆదేశాలు లేకుండా గన్ మెన్స్ షూట్ చేయరు. మా కార్యకర్తలపైన కాల్పులు జరిపిన తీన్మార్ మల్లన్న గన్‌మెన్లను వెంటనే డిస్మిస్ చేయాలి. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఏ గన్ మెన్ కానీ, పోలీసులు కానీ కాల్పులు జరపలేదు. కానీ ఈ రోజు తీన్మార్ మల్లన్న గన్ మెన్స్ ఇలా కాల్పులు జరపడం బాధాకరం." అని కవిత వెల్లడించారు.

# బొట్టు బొట్టులో రాజకీయం

# క్రెడిట్ పోరు మామూలుగా లేదుగా

వాటర్ ఆల్వేస్ మేటర్స్. రాజకీయాల్లో అదే అతి పెద్ద హీటర్. తెలంగాణ వాటర్ వార్‌లో క్రెడిట్ పోరు షురూ అయింది. పాత సర్కార్..ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని కాంగ్రెస్ అంటే, నీటి విడుదల మీది, దాని క్రెడిట్ మాత్రం మాది అంటూ కౌంటర్ ఇస్తోంది విపక్షం.

తెలంగాణ వాటర్ వార్‌లో నయా ట్రెండ్ షురూ అయింది. ప్రాజెక్టులు, వాటి ఖర్చుల లెక్కలు, అవినీతి ఆరోపణలు, అంకెలు-రంకెలు పక్కకుపోయాయి. ప్రస్తుతం నీటి పారుదల రాజకీయం ప్రవహిస్తోంది. ప్రాజెక్టుల చుట్టూ లేటెస్ట్ పొలిటికల్ రౌండ్ షురూ అయింది. ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గత బీఆర్ఎస్ సర్కార్%గా%సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని అధికార కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ప్రాజెక్టుల నుంచి కాంగ్రెస్ సర్కార్ విడుదల చేస్తున్న ప్రతి నీటిబొట్టు తమ కష్టమే అంటోంది గులాబీ పార్టీ. నీటి విడుదల తమ పుణ్యమే అంటూ క్లెయిమ్ చేసుకుంటోంది బీఆర్ఎస్.. లేటెస్టుగా భద్రాద్రి సీతారామ ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలను విడుదల చేశారు. అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు దగ్గర.. మొదటి లిఫ్ట్ పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలు ప్రవహించాయి. సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల ఆలస్యం కావడంతో.. పంటలు ఎండకుండా గోదావరి జలాలను విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ తమ కష్టమే అంటున్న %దీ=ా %ఇదంతా తమ కష్టమే అంటోంది బీఆర్ఎస్. గతంలో కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్టే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు హరీష్. ఈమేరకు ఆయన %శ%లో పోస్ట్





చేశారు. సీతారామ ప్రాజెక్ట్ నుంచి జలాల విడుదల క్రెడిట్ తమదేనంటూ చెప్పకనే చెప్పారు హరీష్.కల్వకుర్తి విషయంలోనూ సేమ్ సీన్

ఇక కొద్ది రోజుల ముందు కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు. అప్పుడు కూడా ఇలాంటి ట్వీట్‌తోనే పొలిటికల్ హీట్ పెంచారు హరీష్. సాగునీరందక అవస్థపడుతున్న లక్షలాదిమంది రైతులతో తరలివచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటేగాని ప్రభుత్వంలో చలనం రాలేదని, తాము ప్రశ్నించాకే.. కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అది తమ విజయమే అంటూ తమ ఖాతాలో వేసేసుకున్నారు హరీష్‌రావు. బొట్టుబొట్టులో రాజకీయంతో తెలంగాణ పాలిటిక్స్ వేడెక్కాయి.

# మిషన్ గోషామహల్..

## హ్యాట్రిక్ స్థానంపై బీజేపీ ఫోకస్..

గ్రేటర్ హైదరాబాద్‌లో బీజేపీకి పట్టున్న నియోజకవర్గాల్లో గోషామహల్ ఒకటి. 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గోషామహల్ స్థానంలో హ్యాట్రిక్ విజయాలు నమోదు చేసింది ఆ పార్టీ. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గోషా మహల్ స్థానం ఒకటే బీజేపీ పరువు నిలబెట్టింది. అలాంటి స్థానంపై రాజాసింగ్ రాజీనామాతో పట్టు కోల్పోకూడదని భావిస్తోంది కమలం పార్టీ. అందుకే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రాజకీయ వ్యూహంలో భాగంగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అభినందన సభను నేతలు గోషామహల్‌లో ఏర్పాటు చేశారు.

ఎంఐఎంకు కంచుకోటలాంటి పాతబస్తీలో తన హిందుత్వ అజెండాతో సై అంటే సై అంటూ రాజకీయం నడిపించారు రాజాసింగ్.. దీంతో గత హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల్లో గోషా మహల్ పరిధిలోని అన్ని కార్పొరేట్ స్థానాలను కైవసం చేసుకుంది భారతీయ జనతా పార్టీ. వచ్చే ఎన్నికల్లో కూడా అదే ఉత్సాహంతో పనిచేసి పాతబస్తీలో తన పట్టును నిలుపుకోవాలని ఆ పార్టీ భావిస్తోంది. అదే లక్ష్యాన్ని రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు పార్టీ శ్రేణుల ముందు ఉంచారు.

సిట్టింగ్ స్థానంపై పట్టు నిలుపుకునే ప్రయత్నం..

ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్‌లో బీజేపీకి బలమైన నేతలతో పాటు క్యాడర్ ఉంది. కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో పాటు ఎంపీ లక్ష్మణ్, ప్రస్తుత రాష్ట్ర చీఫ్ రామ్‌చందర్‌రావు వంటి




లీడర్లు భాగ్యనగరం నుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గ్రేటర్‌లో ఆ పార్టీ 40 మందికి పైగా కార్పొరేటర్లు ఉన్నారు. పాతబస్తీలో ఎంఐఎం తర్వాత రెండో స్థానంలో తన ఉనికిని చాటుకుంటోంది బీజేపీ. అందుకే అక్కడ బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలని భావిస్తోంది. అక్కడ ఎంఐఎం పార్టీని ఢీకొడితే గ్రేటర్‌లో మంచి పట్టు వస్తుందని లెక్కలు వేసుకుంటోంది.

అలాగే గోషామహాల్ బీజేపీకి సిట్టింగ్ స్థానం కావడంతో ఆ సీటును ఎలాగైనా నిలబెట్టుకోవాలని భావిస్తోంది. అందుకే పక్కాగా వ్యూహాలు రచిస్తున్నారు. మరి గోషామహాల్‌లో ఓ వైపు రాజాసింగ్‌ను మరోవైపు ఎంఐఎంను ఎదుర్కొనే ఆ నేత ఎవరో చూడాలి.

# రైలు బోగీల్లో సీసీ కెమెరాలు

న్యూఢిల్లీ, జూలై 13: ప్రయాణికుల భద్రతను పెంచే దిశగా రేల్వే శాఖ కీలక ముందడుగు వేసింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా 74 వేల ప్యాసింజర్ కోచ్‌లతో పాటు 15 వేల లోకోమోటివ్‌లలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టుకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆమోదం తెలిపారు. నార్తర్న్ రైల్వే పరిధిలో లోకో ఇంజన్లు, కోచ్‌లలో ప్రయోగాత్మకంగా సీసీటీవీ కెమెరాలను అమర్చి, వాటి పనితీరును పరిశీలించిన తరువాత ఈ వ్యవస్థను దేశవ్యాప్తంగా విస్తరించాలని నిర్ణయించారు. సీసీటీవీ కెమెరాల ఏర్పాటుతో రైళ్లలో నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని రైల్వే శాఖ భావిస్తోంది.

సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఇలా..

ప్రతి ప్యాసింజర్ కోచ్‌లో నాలుగు డోమ్-రకం సీసీటీవీ కెమెరాలు (ప్రతి ప్రవేశ మార్గంలో రెండు) ఉంటాయి. ప్రతి లోకోమోటివ్ కోచ్‌లలో

2లో



# బోనాల జాతరలో సీఎం

## అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ





సికింద్రాబాద్ బోనాల జాతర అట్టహాసంగా జరుగుతోంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి రేవంత్ పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న సీఎం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆ తల్లిని కోరుకున్నట్లు సీఎం తెలిపారు. సీఎంతో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. హర్యానా గవర్నర్ బంగారు దత్తాత్రేయతోపాటు పలువురు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.లష్కర్ బోనాల సందర్భంగా ఇప్పటికే ఆలయ పరిసరాలు భక్తులతో కిటికటలాడుతున్నాయి. ఆషాడమాసంలో జరిగే బోనాల జాతరకు చాలా ప్రత్యకత ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే ఈ పండుగ సందర్భంగా జరుపుకుంటున్నారు. ఈ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి 200 ఏళ్ల చరిత్ర ఉంది. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం ఈ జాతరను ప్రతిష్టాత్మకంగా తీసుకుని వైభవంగా నిర్వహిస్తోంది.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి..

## జాగృతి కార్యకర్తకి గాయాలు




హైదరాబాద్: మేడిపల్లిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి సంబంధించిన క్యూ న్యూస్ కార్యాలయంపై మరోసారి దాడి జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై మల్లన్న చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాగృతి కార్యకర్తలు క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి చేశారు. దాడి సమయంలో కార్యాలయంలోనే తీన్మార్ మల్లన్న ఉన్నాడు.

కవిత బీసీ ఉద్యమాన్ని తీన్మార్ మల్లన్న తప్పుబట్టారు. మల్లన్న కార్యాలయంలో ఉన్న

2లో

# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం:

హైదరాబాద్: పరిపాలన అంటే కేవలం శంకుస్థాపనలు చేయడం మాత్రమే కాదని.. అభివృద్ధి, ప్రగతి అంటే రాజకీయ హంగులు ఆర్భాటాలు ఏమాత్రం కాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. నిజమైన నాయకుడు ఒక తరం లేదా ఒక ఎన్నిక గురించి మాత్రమే ఆలోచించరని చెప్పుకొచ్చారు. తరతరాలపాటు తెలంగాణ రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించే ప్రణాళికలే నిజమైన నాయకుడి పనితనమని తెలిపారు కేటీఆర్. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా కేటీఆర్ ట్వీట్ చేశారు. అలాంటి నాయకుడు కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా రెండు అద్భుత ఫలితాలను తెలంగాణ ఈరోజు సాధించిందని ఉద్ఘాటించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్

2లో



# సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు సాక్ష్యం:

ప్రాజెక్ట్ కేసీఆర్ విజన్‌కు మరో జీవన సాక్ష్యమని నొక్కిచెప్పారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మోటార్లు ఆన్ చేయడంతో.. ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి, వ్యవసాయ భూమికి సాగునీరు అందుతోందని వెల్లడించారు. కేసీఆర్ హయాంలోని మరో అద్భుతం యాదాద్రి థర్మల్ ప్లాంట్. దామరచర్ల అల్ట్రా మెగా థర్మల్ పవర్ ప్లాంట్‌లోని యూనిట్ వన్‌లో 72 గంటల కోడ్ (%జూణ%)ని విజయవంతంగా పూర్తి చేసిందని చెప్పుకొచ్చారు. తమ నాయకుడు కేసీఆర్ పాలన, విజన్ మా అందరికీ గర్వకారణమని కేటీఆర్ పేర్కొన్నారు.కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలంగా చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు (%ఝుతీఅంష్త్ర ఝశీ%) తెలిపారు. ఎట్టకేలకు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి నీళ్లు అందించడంతో రైతులు కేసీఆర్ కృషిని గుర్తు చేసుకుంటున్నారని చెప్పుకొచ్చారు. గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసే ఈ ప్రాజెక్టు విలువ ఏమిటో ఇప్పుడు అనుభవంలోకి వచ్చిందని అన్నారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టు ఓ సజీవ సాక్ష్యమని ఉద్ఘాటించారు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్లే, కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని రేవంత్ ప్రభుత్వం ఆదుకోవాలని హరీశ్‌రావు కోరారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి.. జాగృతి కార్యకర్తకి గాయాలు

ఫర్నిచర్, అద్దాలను ధ్వంసం చేశారు. జాగృతి సభ్యులు బయటకి వెళ్లకపోతే కాల్పులు జరుపుతామని మల్లన్న గన్‌మెన్ హెచ్చరించాడు. గన్‌మెన్ హెచ్చరించినా కార్యాలయం నుంచి జాగృతి సభ్యులు వెళ్లకపోవడంతో గాల్లోకి 5 రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో జాగృతి సభ్యుడు సాయి అనే యువకుడికి గాయాలయ్యాయి. వెంటనే యువకుడిని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సాయికి ఆస్పత్రిలో చికిత్స కొనసాగుతోంది. ఆయన చేతి నుంచి బులెట్ వెళ్లినట్లు వైద్యులు గుర్తించారు. అయితే తీన్మార్ మల్లన్న కార్యాలయంలో ఎక్కువగా రక్తం మరకలు కనిపించాయి. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆ ప్రాంతంలో హై టెన్షన్ వాతావరణం నెలకొనడంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.క్యూ న్యూస్ ఆఫీస్‌పై దాడి జరగడంతో సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. జాగృతి కార్యకర్తలు కఠిన చర్యలకు పాల్పడే అవకాశం ఉందని తెలియడంతో తీన్మార్ మల్లన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. జర్నలిస్ట్ సంఘాలు, ప్రజా సంఘాలు ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. మీడియా సంస్థలపై దాడులు చేయడం సరికాదని తీన్మార్ మల్లన్న అన్నారు. రాష్ట్రంలో జాగృతి కార్యకర్తలు, బీఆర్ఎస్ నేతలు శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్నారని తీన్మార్ మల్లన్న తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యూ న్యూస్‌కి, తనకి భద్రత కల్పించాలని పోలీసులను తీన్మార్ మల్లన్న కోరారు.

# రైలు బోగీల్లో సీసీ కెమెరాలు

ముందు, వెనుక, రెండు వైపులా ఒక్కో కెమెరా ఉంటుంది. ప్రతి లోకోమోటివ్ క్యాబ్‌లో (ముందు, వెనుక) ఒక డోమ్ సీసీటీవీ కెమెరా, రెండు డెస్క్ మౌంటెడ్ మైక్రోఫోన్‌లు అమరుస్తారు. గంటకు 100 కి.మీ వేగంతో వెళ్తున్న రైలులో, తక్కువ వెలుతురులోనూ స్పష్టమైన, అధిక నాణ్యత గల ఫుటేజీని అందించేలా కెమెరాలు ఉండాలని అధికారులను రైల్వేశాఖ ఆదేశించింది. సీసీటీవీ కెమెరాల ఏర్పాటుతో ప్రయాణికుల గోప్యతకు భంగం కలగకుండా తలుపుల వద్ద మాత్రమే వాటిని అమర్చనున్నారు. ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడానికే ఈ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ఈ ఆధునికీకరణ ప్రయత్నాలు భారతీయ రైల్వే ప్రయాణికులకు సురక్షితమైన, పటిష్టమైన ప్రయాణ అనుభవాన్ని అందించాలనే నిబద్ధతకు నిదర్శనం అని అధికారులు పేర్కొన్నారు.

రైల్వే రిక్రూట్‌మెంట్‌లో ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు

ఉద్యోగ నియామక ప్రక్రియను మరింత పారదర్శకంగా రూపొందించాలని రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్ణయించింది. రాబోయే నాలుగు నెలల్లో రైల్వేలోని అన్ని నియామక కేంద్రా ల్లో ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు సాంకేతికతను ప్రవేశపెట్టనుంది. దీంతో రిక్రూట్‌మెంట్ ప్రక్రియలో మోసాలను అరికట్టడమే ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ వ్యవస్థ ఆధార్ ఈ-కేవైసీని ఉపయోగించుకుని, అభ్యర్థుల గుర్తింపును పలు దశల్లో ధ్రువీకరిస్తుంది. దరఖాస్తుల సమర్పణ సమయంలో, పరీక్ష రోజున, చివరికి పరీక్ష పూర్తయ్యాక కూడా.. పరీక్షకు హాజరైన వ్యక్తి, దరఖాస్తు చేసుకున్న వ్యక్తి ఒకరేనా, కాదా అని దీని ద్వారా నిర్ధారిస్తారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## - ఉప్పల్ సెక్షన్ ఏ.ఈ. ఎన్. నిఖిల్

**ఉప్పల్, జూలై 13 ( నమస్తే హైదరాబాద్ ):** శాఖపరమైన మరమ్మతులు చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా ఈనెల 14వ తేదీ సోమవారం 11 కె.వి శ్రీశ్రీ నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఉప్పల్ సెక్షన్ ఏ.ఈ. ఎన్ నిఖిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో ఆదర్శనగర్, గాంధీనగర్ శ్రీశ్రీ నగర్, స్వరూప్ నగర్, మల్లికార్జున నగర్, నాగదేవత టెంపుల్, భరత్ నగర్, సెవెన్ హిల్స్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే స్ట్రీట్ నెంబర్ -8 ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5. 30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. ఆ సమయంలో సర్వే కాలనీ, సర్వే ఆఫీస్, స్కైవాక్ ఆపోజిట్ జెన్ ప్యాక్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమతో సవిసిబ్బందితో సహకరించాలని ఏఈ ఎన్ నిఖిల్ విజ్ఞప్తి చేశారు.




# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూలై 13 ( నమస్తే హైదరాబాద్ ):**ఓల్డ్ రామంతాపూర్ జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. తన దృష్టికి వచ్చిన మాదిగ సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.లైబ్రరీ ఏర్పాటు చేస్తా అని డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు , బోసాని పవన్, సూరం శంకర్, ముత్యాల నరహింహా, అధ్యక్షుడు ఆనంద్, నర్సింహా, భరత్, అశోక్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం -నెమలి అనిల్ కుమార్





## -కాంగ్రెస్ పార్టీ "బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ లోని భవానినగర్ కాలనీలో పర్యటన

**ఉప్పల్, జులై 13 ( నమస్తే హైదరాబాద్):**

బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మల్లాపూర్ డివిజన్ లోని భవానినగర్ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ఆదివారం అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పర్యటించడం జరిగింది,కాలనీలో ఉన్న ప్రధాన సమస్యల గురించి తెలుసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడడం జరిగింది.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారం తో సమస్యల పరిష్కారానికై కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో భవాని నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నర్సింహా రావు ,వర్కింగ్ ప్రెసిడెంట్ కటకం సురేష్ , ఉపాధ్యక్షులు బాబా,నిర్మల దేవి , అడ్వైజర్ శ్రీమన్నారాయణ ,ఆర్గనైసింగ్ సెక్రటరీ సిద్దేశ్వర్ ,జాయింట్ సిక్రెటరీ రాజు ,కివిరాజ్ పన్వార్ ,సతీష్ ,మల్లాపూర్ సీనియర్ నాయకులు సీతాల వీరాస్వామి ,మేడ్చల్ మల్కాజ్గిరి ఎస్ సి. సెల్ అడ్వైజర్ పీజీ .సుదర్శన్, మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి టి.శ్రీకాంత్ రెడ్డి ,సంయుక్త కార్యదర్శి వి .శ్రీనివాస్ ,మల్లాపూర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్ ,కె.సురేష్ గౌడ్ ,పాషా ,మల్లాపూర్ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంగవీటి ప్రిన్కు ,అశోక్ గౌడ్ ,జానీ ,హరి ,భాను ,భరత్ ,రఘు ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి

## - నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్

**ఉప్పల్, జూలై 13 ( నమస్తే హైదరాబాద్ ):**

సాయి నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ పేర్కొన్నారు. నాచారం సాయి నగర్ కాలనీలో చాలా కాలంగా ఉన్న మురుగునీటి సమస్య వల్ల ప్రతిరోజు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ లను సమస్య పరిష్కారానికి డ్రైనేజీ లైన్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. సమస్య పరిష్కరించడానికి సుమారు అయిదున్నర లక్షల రూపాయల నిధులు మంజూరు చేయించి డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరిగింది. నాచారం ప్రధాన రహదారి పైనుండి చంద్ర గ్రాండ్ హొటల్ పక్కనున్న చిన్న వీధిలో పెద్ద ఎత్తున వర్షపు నీరు కాలనీలోకి వచ్చి చేరుతుంది. ఈ సమస్య పరిష్కారానికి ఇదివరకే సుమారు 4 లక్షల రూపాయల వ్యయంతో చంద్ర గ్రాండ్ హొటల్ పక్కన ఉన్న చిన్న వీధిలో డ్రైనేజీ నిర్మాణం చేయించడం జరిగింది. కొద్ది భాగం ఓపెన్ నాలా పైన ఆర్ సి సి స్లాబ్ ఉండటం వల్ల స్లాబ్ కింద ఉన్న కచ్చా నాలా పూర్తిగా మురుగునీరు వర్షపు నీరు రోడ్డుపైకి వస్తున్నాయి. ఐదున్నర లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ పనులు ఆర్ సి సి స్లాబ్ ఉన్న ప్రాంతంలో చేయకుండా మిగతాది చేయడం జరిగింది. ఆర్సీసీ స్లాబ్ తొలగించి మిగిలిన కొంత ప్రాంతం కూడా భూగర్భ డ్రైనేజీ నిర్మించాలని జలమండలి డీజీఎం సతీష్ ని కార్పొరేటర్ కోరడంతో ఆర్ సి సి



స్లాబ్ మేం కట్ చేయలేము మీరు చేయించండి మేము అందులో డ్రైనేజ్ లైన్ వేస్తామని హామీ ఇవ్వడంతో కార్పొరేటర్ తమ స్వంత ఖర్చులతో సుమారు 20 మీటర్లు ఉన్న ఆర్సీసీ స్లాబ్ ను పూర్తిగా తొలగించడం జరిగింది. తొందర్లోనే పూర్తి డ్రైనేజీ నిర్మాణం చేపడతామని కార్పోరేటర్ కాలనీవాసులకు హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు సాయి జెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, స్వామి కాలనీవాసులు రవుఫ్, రూప తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మహాలక్ష్మి నగర్ కాలనీ నూతన అధ్యక్షుడుగా "రూపని విష్ణు" ఘన విజయం





**వరుసగా 2వసారి అధ్యక్షుడిగా గెలిచిన రూపని విష్ణు**

**కాలనీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా కృషి చేస్తా...**

**నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా...**

**- శ్రీ మహాలక్ష్మి నగర్ కాలనీ నూతన అధ్యక్షుడు,రూపని విష్ణు**

**బోడుప్పల్ (నమస్తే హైదరాబాద్):** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 15వ డివిజన్ పరిధిలోని శ్రీ మహాలక్ష్మి నగర్ కాలనీ అసోసియేషన్ ఎన్నికలలో కాలనీ నూతన అధ్యక్షుడిగా రూపాని విష్ణు విజయం సాధించాడు.రూపని విష్ణు వరుసగా 2వసారి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం విశేషం.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ రూపని విష్ణుకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రూపని విష్ణు మాట్లాడుతూ పార్టీలకతీతంగా, కాలనీవాసుల అందరి సహకారంతో కాలనీని అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని,తనపై నమ్మకంతో 2వసారి అవకాశం కల్పించిన కొత్త కిషోర్ గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, అధ్యక్షుడిగా గెలిపించిన కాలనీవాసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.త్వరలో పూర్తి స్థాయి నూతన కమిటీని ఎన్నుకుంటామని రూపని విష్ణు తెలిపారు.

# హబ్సిగూడ సెక్షన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

## -విద్యుత్ శాఖ ఏ.ఈ. వి. గణేష్




**ఉప్పల్, జూలై 13( నమస్తే హైదరాబాద్ ):** శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా ఈనెల 14వ తేదీ సోమవారం 11 కె.వి సిసిఎంబి ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ సెక్షన్ విద్యుత్ శాఖ ఏఈ వి గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ సమయంలో వీఎస్టీ కాలనీ భవాని నగర్ రోడ్ నెంబర్ 1,2,3 రాజీవ్ నగర్ లలో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే 11 కెవి స్నేహపురి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు స్నేహపురి, శ్రీనగర్ కాలనీ, వి ఎస్ టి కాలనీ, భవాని నగర్, టి అండ్ టి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. 11 కెవి నాచారం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు కాకతీయ నగర్ రోడ్ నెంబర్ 1,2, హబ్సిగూడ హరిజన బస్తీ, పి అండ్ టి కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని హబ్సిగూడ సెక్షన్ ఏ.ఈ. వి. గణేష్ విజ్ఞప్తి చేశారు.

# విస్టా బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, జూలై 13 ( నమస్తే హైదరాబాద్):** చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఎం.ఎన్.ఆర్ బాడ్మింటన్ కోర్టు లో జరిగిన విస్టా బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ లో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నిలుపుతాయని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో అలరిస్తున్న హస్తకళ ప్రదర్శన

## - అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన





**ఉప్పల్, జూలై 13 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ మినీ శిల్పారామం లో ఏర్పాటు చేసిన "థీమాటిక్ ఎక్సహిబిషన్" రెండవరోజు హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకున్నాయి, హ్యాండ్ బ్లాక్ ప్రింటెడ్ డ్రెస్సెస్ , కొండపల్లి బొమ్మలు, చెరియల్ మాస్కులు, పెయింటింగ్స్, సవర పెయింటింగ్స్, క్రాస్ స్టిచ్ , బొబ్బిన్ లేస్ , అగర్బతిలు , బుట్టలు, మరి ఎన్నో హస్తకళా ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఆదివారం చంద్ర శేఖర్ శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో ఝేమ్ ఝేమ్ తనన, పుష్పాంజలి, జయము జయము, నారాయణతేయ్, తక్కువేమి మనకు, కొలువైతివారంగా సాయి, చంద్ర శేఖరం, జతిస్వరం, పలుకే బంగారమాయెనా , ప్రహ్లాద శబ్దం, ధనశ్రీ తిల్లాన, బృందావన నిలయే మొదలైన అంశాలను సురభి, శ్రీ అన్షు, వాసుకి, రిషిక, యోగదా, శాన్వి, రిత్విక్, అనేక, అనికా, వల్లభి, మేధ, అక్షర, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

# ఆడబిడ్డలకు రామన్న పెళ్లి కానుక





**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్):** ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో ఆడబిడ్డల పెళ్లిళ్లకు పెళ్లికానుకగా రూ . 5వేలు అందిస్తూ వల్లపురెడ్డి రాం రెడ్డి అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. నారాయణగిరి గ్రామానికి చెందిన కంచర్ల లింగయ్య- లింగమ్మల కూతురు చి.ల.సౌ మానస కు అలాగే అదే గ్రామానికి చెందిన ముప్పారపు రజాక్-సరళ దంపతుల కూతురు చి.ల.సౌ శ్రావణి వివాహానికి గ్రామానికి చెందిన వల్లపురెడ్డి రాం రెడ్డి పెళ్లి కానుకగా చెరో రూ.5వేలు రూపాయలు మొత్తము రూ.10 వేలు అందించారు. ఆదివారం రామన్న యువసేన సభ్యులు వారికి పెళ్లి కానుక డబ్బులను అందజేశారు. ఈ కార్యక్రమంలో. పిఏసిఎస్ డైరెక్టర్ మడి కంటి రాజయ్య, మాజీ ఉపసర్పంచ్ పుట్ట కుమార్, మడికంటి వెంకటయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బాషబోయిన రాజు, గంటే క్రిష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వక్కల కరుణాకర్, కంచర్ల లింగయ్య, కుందేళ్ల వెంకటేష్, రామన్న యువసేన సభ్యులు మజ్జిగ సంపత్, చందు, రాకేష్, హరీష్, పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట బందోబస్తు - జిల్లా ఎస్పీ







**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి) :** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం రోజు జరగనున్న ముఖ్యమంత్రి గారి పర్యటన, బహిరంగ సభకు సంబంధించి అన్ని భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా పని చేస్తున్నాము, 1200 మంది పోలీసు సిబ్బంది బందోబస్తు విధులు నిర్వర్తిస్తారు అన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ సిబ్బంది, నల్గొండ, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఆర్వీఎస్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన పోలీసు సిబ్బంది విధులు బ్రీఫింగ్ కార్యక్రమం కు ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు హాజరై విధుల నిర్వహణ గురించి సలహాలు సూచనలు అందించారు. సామాన్యులకు, బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వర్తించాలని, పార్కింగ్ ప్రదేశాలను వాహనదారులకు చూపిస్తూ ట్రాఫిక్ పునరుద్ధరించాలని ఆదేశించారు. వాహనదారులు వారు వచ్చే మార్గంలో కేటాయించబడిన పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు నిలుపుకోవాలని పోలీసు వారి సూచనలు పాటిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు. అనంతరం పోలీసు బందోబస్తు ఏర్పాట్లు, సెక్యూరిటీ మేనేజ్మెంట్, బహిరంగ సభ ప్రాంగణంలో సెక్యూరిటీ, హెలిప్యాడ్ వద్ద పరిశీలించారు

సిబ్బంది వివరాలు..

అదనపు ఎస్పీలు - 4
డిఎస్పీలు - 6
ఇన్స్పెక్టర్ లు - 33
సబ్ ఇన్స్పెక్టర్ - 110
ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ - 185
కానిస్టేబుల్, హోంగార్డ్ - 650
మహిళా సిబ్బంది - 150

స్పెషల్ పార్టీలు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, రోప్ టీమ్స్, షి టీమ్స్, మఫ్టి టీమ్స్ ఉంటాయి.

పార్కింగ్ ప్రదేశాల కేటాయింపు

- సూర్యాపేట, తొర్రూరు, జనగాం వైపుగా వచ్చే ఆర్టీసీ బస్సులు, పెద్ద వాహనాలు అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్, సంత నందు ఏర్పాటు చేసిన పి6, పి7 ప్రదేశాల్లో నిలుపుకోవాలి.
- సూర్యాపేట, తొర్రూరు, జనగాం వైపుగా వచ్చే ట్రాక్టర్లు, డీసీఎం లు తిరుమలగిరి క్రాస్ రోడ్ నుండి జనగాం వెళ్లే రోడ్డు మార్గంలో ఎడమవైపున సంత వెనకాల స్థలంలో ఏర్పాటు చేసిన పి4 పార్కింగ్ ప్రదేశంలో నిలుపుకోవాలి.
- జనగామ, తొర్రూరు, సూర్యాపేట వైపుగా వచ్చే కార్లు, ఆటోలు, మిని వ్యాన్ లు వలిగొండ రోడ్డులో వచ్చి చెరువుకట్ట మార్గంలో ఉన్న పి2, పి 11 మరియు %ా%5 పార్కింగ్ ప్రదేశాల్లో నిలుపుకోవాలి.
- తొర్రూరు, సూర్యాపేట, జనగాం వైపుగా వచ్చే ద్విచక్ర వాహనాలు వలిగొండ మార్గంలో చెరువుకట్ట రోడ్డులో ఏర్పాటు చేసిన పి3 పార్కింగ్ స్థలంలో నిలుపుకోవాలి.
- వలిగొండ మార్గంలో వచ్చే ఆర్టీసీ బస్సులు, పెద్ద వాహనాలు అదే మార్గంలో ఉన్న ఐకెపి సెంటర్ నందు ఏర్పాటు చేసిన పి10 పార్కింగ్ ప్రదేశంలో, వెంచర్ నందు ఏర్పాటు చేసిన పి8 పార్కింగ్ ప్రదేశంలో వాహనాలు నిలుపుకోవాలి.
- వలిగొండ వైపుగా వచ్చే కార్లు ఆటోలు మినీ వ్యాన్ లు వెంచర్ ప్రదేశంలో ఏర్పాటు చేసిన పి9 పార్కింగ్ ప్రవేశము నందు నిలుపుకోవాలి.

పోలీసు సిబ్బందికి బ్రీఫింగ్ కార్యక్రమం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, డి.ఎస్.పి లు ప్రసన్న కుమార్, శ్రీధర్, శ్రీనివాస్ రావు, సురేష్ కుమార్, మొగలయ్య, రవి, వెంకట్ రెడ్డి, సీఐ లు, ఎస్సై లు, సిబ్బంది ఉన్నారు.

# చాడ సరిత గారి పార్థివ దేహానికి నివాళులర్పించిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు గుడివెనుక దేవేందర్



**వేలేరు జూలై 13 (నమస్తే హైదరాబాద్ ):**మల్లికుదుర్ల గ్రామానికి చెందిన చాడ సరిత వేలేరు మాజీ జడ్పీటీసీ గారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబటి విష్ణు వర్ధన్ రాజు బోల్ల భరత్ మీరలా కిట్టు బైరి సందీప్ బూర్గుల సురేష్ మరిజే శశికుమార్ ఈ పరామర్శలో పాల్గొనడం జరిగింది.

# వైభవంగా వాసవి మాత దేవాలయంలో శాకాంబరి ఉత్సవాలు



**ఘట్కేసర్ జూలై 13 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కొలువుతీరిన శ్రీ వాసవి మాత శాకాంబరి రూపంలో కూరగాయలతో అవతరించడం ప్రత్యేకత, ఈ సంవత్సరంలో కరువు కాటకాలు రాకుండా ఉండాలని, శాఖలు అంటే కూరగాయలతో అంబరం అంటే ధరించడం, అందరూ సస్యశ్యామలంగా సంతోషంగా ఉండాలని ఈ పూజలు జరిపించారు. గత మూడు సంవత్సరాలుగా ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉన్నటువంటి వాసవి మాతకు ప్రత్యేక పూజలు జరిపించడం ఆనవాయితీ, ఈ కార్యక్రమానికి ఘట్కేసర్ మహిళా మణులంతా అధిక సంఖ్యలో విచ్చేశారు అమ్మవారిని కొలిచారు. ఈ కార్యక్రమం ఘట్కేసర్ మండల అధ్యక్షుడు పసునూరి చంద్రశేఖర్ గ్రామ శాఖ అధ్యక్షుడు రవ్వశరత్, ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బచ్చు మమతా అడ్వకేట్, ప్రధాన కార్యదర్శి బచ్చు సరిత కోశాధికారి పోలా చందన, పస్పునురి జ్యోతి, బూరుగు మేఘమాల, రవ్వా నవనీత, ఉడుత హిమబిందు, బచ్చు శ్రవణ్ కుమార్,బచ్చు ప్రమోద్, పోల విశ్వనాథం ,గార్లపాటి వెంకన్న, బచ్చు నగేష్ ,బూరుగు చంద్రశేఖర్, బచ్చు విజయ్, బుస్సా గోపి, కేదారిశ్వర్, తల్లం శ్రీనివాస్, సుధాకర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలిలో విడివిడిగా 15 మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్ అరెస్ట్

%హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులే లక్ష్యంగా గంజాయి దందా గుట్టు రట్టు చేసింది ఈగల్ టీమ్. ప్రత్యేకంగా నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్‌లో డ్రగ్ పెడ్లర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఐటీ క్యాంపస్‌లు, టెక్ కారిడార్ ప్రాంతాల్లో ఈ స్థాయిలో గంజాయి అమ్మకం, వినియోగం జరగడంపై అధికారులే స్టన్ అయ్యారు. పోలీసులు అరెస్టు చేసిన డ్రగ్ పెడ్లర్ సందీప్.. 'బచ్చాఆగయా' అనే కోడ్ పేరుతో గంజాయి కొనుగోలుదారులతో కమ్యూనికేషన్ చేస్తుండటాన్ని గుర్తించారు. ఇందుకోసం అతను 100 మందితో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేశాడు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే టార్గెట్ అయినట్లు వెల్లడించారు.

# అంజన్న ఆశయాలను కొనసాగిద్దాం..

**ఘనంగా కామ్రేడ్ అంజన్న సంస్మరణ సభ**

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్**





**దేవర్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన సిపిఐ(ఎం) సినియర్ నాయకుడు వడ్లకొండ చిన్న అంజన్న ఆశయాలను కోనసాగిద్దామని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు.గత వారం క్రితం అనారోగ్యంతో అంజన్న మృతి చెందగా స్వగ్రామమైన నీర్మాలలో మండల సిపిఐ(ఎం)పార్టీ కార్యదర్శి ఇంటి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సంతాప సభ ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా, పాల్గొన్న సింగారపు రమేష్ అంజన్న ఫోటోకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతు అంజన్న ఆనాడు దోరలకు వ్యతిరేకంగా భూపోరాటలు నిర్వహించారని పోరాటంలో కుటుంబంను సైతం ఇబ్బందులకు చేయగా చాల రోజులు కుటుంబానికి దూరం ఉండవల్సి వచ్చిందని అన్నారు.గ్రామంలో సైతం అన్నివర్గాలకు అండగా ఉంటు ఎన్నో సమస్యలపై పోరాటం చేసారు.సమస్య ఎక్కడ ఉన్న పేదల పక్షాన నిలబడి నియోజకవర్గ పరిధిలో తనకంటు ఒక గుర్తింపు పొందిన వ్యక్తి అని అన్నారు.ఆయన మరణం పార్టీకి తీరని లోటని ఆయన స్పూర్తితో పార్టీ నాయకులు ముందుగు సాగలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అ పార్టీ సీనియర్ నాయకులు పల్ల బాలకృష్ణారెడ్డి, జిల్లా కమిటీసభ్యులు చించు విజేందర్,జోగు ప్రకాష్, పోతుకునూరి ఉపేందర్ ,బూడిది గోపి గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటమల్లు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసగాని సుమ, సిపిఐ జిల్లా నాయకుడు సొప్పరి సోమయ్య, మండల నాయకుల, పయవుల బిక్షపతి, ఐలాపూర్ నరసమ్మ, వడ్లకొండ సమ్మిరెడ్డి, కాసర్ల మాధవరెడ్డి , కాసర్ల యాదవ రెడ్డి, సింగారపు అయోధ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఉడత రవి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటి సంజీవరెడ్డి,బక్క నాగరాజు,కాడబోయిన మల్లేష్, సప్పరి బాలస్వామి, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## చాడ సరిత రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



**వేలేరు (నమస్తే హైదరాబాద్) :** వేలేరు మాజీ జెడ్పీటీసీ చాడ సరిత రెడ్డి గారు అనారోగ్యంతో ఆకస్మికంగా మృతిచెందిన విషాద వార్తను తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య గారు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాడ సరిత రెడ్డి గారు ఎంతో శ్రమించి ప్రజల మద్దతుతో నాయకురాలిగా ఎదిగారని గ్రామీణ స్థాయిలో మహిళా నేతగా తనదైన ముద్ర వేసి, అభివృద్ధి, సేవా రంగాల్లో విశేష కృషి చేశారు.ఆమె మృతి తీరనిలోటు అని పేర్కొన్నారు.

ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సంతాపం వ్యక్తం చేసి ఈ క్లిష్ట సమయంలో దేవుడు వారికి కుటుంబ సభ్యులకు ధైర్యం, సహనం ప్రసాదించాలనీ సరిత రెడ్డి గారి ఆత్మకు శాంతి కలగజేయాలని ప్రార్థిస్తున్నాననీ డా. రాజయ్య తెలిపారు.

## కాశ బోయిన యాదయ్య చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మంత్రి ఎర్రబెలి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్ ):**దేవరుప్పుల మండలం కడవెండి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ కాశ బోయిన నాగేష్ వారి తండ్రి కాశ బోయిన యాదయ్య ఇటీవల మృతిచెందగా ఆదివారం విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాశ బోయిన యాదయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. వారితో పాటు జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటిపల్లి మహేష్, మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశం, రత్నాకర్ రెడ్డి, కారుపోతుల యాదగిరి, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, ఏఎంసీ డైరెక్టర్ కుతాటి నరసింహులు, ఎండి మదర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి

- రెండు లక్షల రైతు రుణమాఫీ
- రైతుల భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం
- బీసీ కులగణన,ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- ఎమ్మెల్యే ముందల సామేల్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి వైపు పయనం
- తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ శ్రీధర్



**నాగారం నమస్తే హైదరాబాద్ (జూలై 13)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభను అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జ శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే దేశంలో ఏ రాష్ట్రము చేయని విధంగా బీసీ కులగణన అలాగే గత 30 ఏళ్లుగా పోరాడిన ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ అటు బీసీలకు ఇటు ఎస్సీలకు వాళ్లకు రావాల్సిన వాటా వాల్లకు కల్పిస్తుందని, ఈ ఘనత సాధించిన రాష్ట్రంగా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలుస్తుందని అన్నారు. అదేవిధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఆహార భద్రతకు పెద్దపీట వేస్తూ సన్న బియ్యం పంపిణీ, ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందించాలనే లక్ష్యంతో ఇంద్రమ్మ ఇండ్లు పథకాన్ని, రైతుల భూ సమస్యలు పరిష్కారం కొరకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చి రైతుల పక్షాన నిలిచిందని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మందుల సామేలు ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి కొరకు పదిహేను వందల కోట్లప్రాజెక్ట్ లు తీసుకువచ్చారని,ఇంటిగ్రేటెడ్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల,వంద పడకల ఆసుపత్రి నిర్మాణం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ ప్రజలకు ఎంతో దగ్గరైనారని అన్నారు.అన్నా అంటే నేనున్నా అని ఆపదలో ఉంటే ఆదుకునే నాయకుడు మందుల సామేల్ అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దశాబ్ద కాలంగా నిరుపేదలు రేషన్ కార్డులకు నోచుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు మందుల సామేల్ ఆధ్వర్యంలో తిరుమలగిరి మండల కేంద్రంలో నేడు (సోమవారం ) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయ తలపెట్టిన నూతన రేషన్ కార్డుల పంపిణీ బహిరంగ సభను బీసీలు మాదిగలు సబ్బండ కులాల ప్రజలు కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు అనుబంధ సంఘాల నాయకులు యువజన నాయకులు, సేవాదళ్ నాయకులు, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.వారి వెంట మాదిగ దండోరా జిల్లా కార్యదర్శి శ్రీశైలం, ఎస్సీ సెల్ నాగారం మండల అధ్యక్షులు మరియు తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండె అంజయ్య, కాంగ్రెస్ పార్టీ పస్తాల గ్రామ శాఖ అధ్యక్షులు బండగొర్ల కుమార స్వామి తదితరులు ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల సేవలు సద్వినియోగం చేసుకోవాలి



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :** జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం డాక్టర్ మెడికల్ ఆఫీసర్ రవితేజ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పని చేస్తుందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందాలని ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు కొనసాగించామని పేర్కొన్నారు, వైద్య సేవలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యాప్తంగా కోరారు. స్టాఫ్ నర్సు సరిత తదితరులు పాల్గొన్నారు.

## గాదరి కిషోర్ కుమార్ పై అవాకులు చవాకులు పేలితే సహించేది లేదు

### బిఆర్ఎస్ పార్టీ నాగారం మండల అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య



**నాగారం నమస్తే హైదరాబాద్: (జూలై 13)** తుంగతుర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిషోర్ కుమార్ పై అవాకులు చవాకులు పేలితే ఊరుకునేది లేదని నాగారం మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్లేట్లపల్లి ఉప్పలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఈ నియోజకవర్గన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి కాళేశ్వరం జలాలను తెచ్చి తుంగతుర్తి ప్రాంతాన్ని సస్యాశ్యామలం చేసిన ఘనత డా గాదారి కిషోర్ కుమార్ ది అని అన్నారు.అన్యాయలు అక్రమాలు భూకబ్జాలు చేసిన ఘనత కాంగ్రెస్ నాయకులదే అన్నారు.అలాంటి నాయకులు డా గాదారి కిషోర్ కుమార్ పై అవాకులు చేవాకులు పేలితే ఎట్టి పరిస్థితిలలో సహించబొమని ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.చెవిటి వెంకన్న వ్యవసాయ కమిషన్ సభ్యుడుగా ఉండి రాజకీయాలు మాట్లాడడం సరికాదన్నారు అవసరమైతే గవర్నర్ కు పిర్యాదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి ఉపాధ్యక్షలు దోమల బాలమల్లు యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్ నాయకులు చిప్పలపల్లి చిరంజీవి తీగుళ్ల ప్రశాంత్ గ్రామ శాఖ అధ్యక్షులు కన్నెబోయిన మల్లేష్ ఎల్క సైదులు తీగుళ్ల యాదగిరి నాగార్జున్ చిరంజీవి బుర్రి సురేష్ రెడ్డి ఆవుల బాను దేవరకొండ మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న సింగపూర్‌కు చంద్రబాబు బృందం

అమరావతి రాజధాని నిర్మాణం.. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు తీసుకురావడమే లక్ష్యంగా సింగపూర్‌కు వెళ్లనున్నారు సీఎం చంద్రబాబు నాయుడు. ఈనెల 26 నుంచి 30 వరకు సింగపూర్‌లో పర్యటించనుంది చంద్రబాబు బృందం. సింగపూర్‌లోని రాజకీయ, వ్యాపార వర్గాలతో సమావేశం కానుంది. నగరాల ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పనపై చర్చలు జరపనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు నారాయణ, నారా లోకేశ్, టీజీ భరత్, అధికారులు సింగపూర్ వెళ్లనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని సింగపూర్ ప్రభుత్వాన్ని కోరనున్నారు.

2014లో అమరావతిని రాజధానిగా ప్రకటించాక.. క్యాపిటల్ సిటీ నిర్మాణం కోసం అప్పటి చంద్రబాబు ప్రభుత్వం.. సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. 2019లో జరిగిన ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చాక సింగపూర్ ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలన్నీ రద్దు చేసింది. 2024లో మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందాలను పునరుద్ధరించాలని నిర్ణయించింది. ఇందుకోసమే చంద్రబాబు ఈనెల 26న సింగపూర్ వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు సింగపూర్‌లో పర్యటించనున్నారు. అక్కడి ప్రభుత్వంతో, అధికారులతో చర్చలు జరిపి ఈనెల 30న ఏపీకి తిరిగిరానున్నారు చంద్రబాబు.

## తెలంగాణకు రెండ్రోజుల పాటు వర్ష సూచన.. ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ!

తెలంగాణలో రాగల రెండ్రోజులు పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణశాఖ వెల్లడించింది. ఆదివారం నుంచి రెండ్రోజుల పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి తేలికపాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది. వాతారణశాఖ హెచ్చరికల ప్రకారం రానున్న హైదరాబాద్ సహా ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.అలాగే వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఆయా జిల్లాల్లో వర్షాలతో పాటు ఈదురుగాలుల కూడా వీసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే సోమవారం కూడా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఆ ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు కూడా వీస్తాయని తెలిపింది. వర్షాలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేసింది.



# అడిగోప్పల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం.



**నమస్తే హైదరాబాద్ :** దుర్గి మండలం లోని అడిగిగోప్పల గ్రామంలో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ %వీ%.జగ్గారావు పత్తిపంటలు పరిశీలించారు.పత్తి పంటలో పస్తుతం పచ్చ దోమ ఆశించినది దీని నివారణకు ఆసిటమీప్రిడ్ 1 లీటర్ నీటికి 1 గ్రాము కలిపి పిచికారి చేయాలి,

ప్రస్తుతం లోటు వర్షపాతం వలన పత్తి పంట లో మొక్కలు వడ పడడం జరుగుతుంది. మొక్కలు బెట్టను తట్టుకొనుటకు మాల్టి కే 19:19:19 ను 1 కేజీ మందు ను 100 లీటర్లు నీటితో కలిపి పిచికారీ చెయాలి. లేదా నానో యూరియా 1 ఎంల్ 1 లీటర్ నీటితో పిచికారీ చెయాలని తెలిపారు.అలాగే రైతు సోదర్లందరూ కూడ పత్తికి వాతావరణం ఆధరిత పంటల భీమా చేయించికోవాలని తెలియజేశారు.

ఎకరకు భీమా 38000 రూపాయలు గాను 1900 రూపాయలు ప్రీమియామ్ చెల్లించాలి. మీ దగ్గర లో ఉన్న మీ సేవా కేంద్రం ను లేదా మీ రైతు సేవా కేంద్రం ను సంప్రదించండి.ఈ కార్యక్రమం లో మాచర్ల వ్యవసాయ సహాయ సంచలకులు శ్రీ వద్దుల జగదీశ్వర రెడ్డి, మండలం వ్యవసాయ అధికారి శ్రీ వై.అమీర్ రెడ్డి,గ్రామ ఉ ధ్యాన అధికారి శ్రీ %=% సాంబ శివా నాయక్, మరియు గ్రామ రైతులు,అధికార్లు,తదితరులు పాల్గోన్నారు.

# పదవి బాధ్యతలు స్వీకరించిన కొండాపురం ఎస్సై మాల్యాద్రి,




**నమస్తే హైదరాబాద్ :** కొండాపురం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా జాజుల మాల్యాద్రి యాదవ్ శనివారం బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు,, పేకాట, జూదం, వంటిచట్ట వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడితే కఠిన చర్యలను తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

# వైసీపీ విస్తృత సమావేశం విజయవంతం, అన్నా రాంబాబు - బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి

## పాత్ర ఎంతో కీలకంవైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్,

**నమస్తే హైదరాబాద్ :** మార్కాపురం టౌన్ నందు బి కన్వెన్షన్ హాల్ నందు వైసిపి విస్తృత స్థాయి సమావేశం విజయవంతంలో ప్రకాశం జిల్లాలో వైసిపి ఇన్చార్జ్ అన్న రాంబాబు మరియు జిల్లా అధ్యక్షులు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు శివ ప్రసాద్ రెడ్డి, గారి పాత్ర ఎంతో ఉందని వైసిపి నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా శనివారం నాడు జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో అన్నా రాంబాబు కు మరియు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి కి శాలువాతో సన్మానించారు. ఈ విస్తృత స్థాయి సమావేశంతో నియోజకవర్గం లో నియోజకవర్గంలో వైసీపీ శ్రేణుల్లో నూతనో త్సాహం నింపారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ కొనియాడారు. నేటికీ జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో గాని మార్కాపురం నియోజకవర్గంలో గాని వైసిపి ఎంతో పటిష్టంగా ఉందంటే దానికి కారణం జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి నియోజకవర్గం ఇంచార్జ్ అన్నా రాంబాబు అని ఆయన పేర్కొన్నారు. అన్న రాంబాబు నాయకత్వంలో ఎన్నికలకు వైసీపీ మరింత పటిష్టమవుతుందన్నారు. నియోజకవర్గంలో వైసిపి చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఘనత అన్నా రాంబాబు దేనని ఆయన పేర్కొన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, రాజకీయాలు చేసినా వచ్చే ఎన్నికల్లో వచ్చేది మాత్రం వైసీపీ ప్రభుత్వమేనని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ప్రకాశం జిల్లా చైర్మన్ బూచేపల్లి శివ రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ రాంబాబు , ప్రకాశం



జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ , పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విజయవంతం చేసిన నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# ఆర్టిసి బస్సు..బైక్ ఢీ..ఒకరు మృతి...

## ఒంగొలు,కర్నూలు జాతీయ రహదారిపై సంఘటన... సంఘటన స్దలానికి చేరుకున్న పోలీసులు...




**నమస్తే హైదరాబాద్ :** పొదిలి మండలం కాటూరివారిపాలెం, అగ్రహరం మద్య లో జాతీయ రహదారిపై ఒంగొలు నుంచి మార్కాపురం వైపు వెళ్తున్న ఆర్టిసి బస్సు, పొదిలి నుంచి ఒంగొలు వైపు వెళ్తున్న బైక్ ఢీ కొనడంతో బైకిస్ట్ అక్కడికక్కడే మృతి చెందాడు.బి మృతుడు మర్రిపూడి మండలం శివరాయునిపేట గ్రామానికి చెందిన మౌడి నెహిమీయా (35) గుర్తింపు..ఈ ప్రమాదంలొ మృతుని బైక్ నుజ్జు నుజ్జు అయింది.

విషయం తెలుసుకున్న పొదిలి సీ.ఐ టి.వెంకటేశ్వర్లు సంఘటన స్దలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.....

# పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్. వారి. మాచర్ల నియోజకవర్గం. బిషప్ జయప్రకాష్



**నమస్తే హైదరాబాద్ :** అండ్.మండలాల కమిటీ. నూతనంగా ఏకగ్రీవం ఎన్నిక. బిషప్. డాక్టర్. జయప్రకాష్ గంజికుంట. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. పల్నాడు డిస్టిక్ పాస్టర్స్.ఫెలోషిప్. వారి ఆధ్వర్యంలో. మాచర్ల.నియోజకవర్గ%శీ%. డైరెక్టర్. రెవ. వేల్పుల డానియల్ అండ్. గౌరవ అధ్యక్షులు. రెవ. ఉప్పు తల మార్క్ వారి.అధ్యక్షతలో. (సంఘ) పాస్టర్. పసల.రాజా. బ్రదర్ పాత నాగేశ్వరావు.గార్ల ఆహ్వానం మేరకు. మాచర్ల పట్టణంలో.యేసు దీవించును ప్రార్ధన మందిరం.లో. లీడర్స్ ఆత్మీయ సమావేశం. ఘనముగా జరిగినది.ఈ కార్యక్రమంలో. ప్రసంగికులు.గురజాల గౌరవ అధ్యక్షులు.రెవ. డాక్టర్. ఆదూరి మాణిక్యరావు దేవుని వాక్యాన్ని అందించారు. బిషప్ జయ ప్రకాష్ మాట్లాడుతూ ఈ ఫెలోషిప్.కు. సేవకుల,పట్ల ఉన్నటువంటి. బాధ్యతలు తెలియజేసి. ఫెలోషిప్ గురించి కొన్ని ముఖ్యమైన విషయాలు సూచించారు. అందరూ ఐక్యంగా ఉండి ఈ ఫెలోషిప్ నీ ముందుకి సాగించాలని కోరారు. ఈ సమావేశంలో. ఫెలోషిప్ ద్వారా. మాచర్ల నియోజకవర్గ%శీ%.ప్రెసిడెంట్..రెవ.ఎ. ఆహారోను. మాచర్ల టౌన్ ప్రెసిడెంట్.రెవ.బి. టైటాస్. మాచర్ల రూరల్ ప్రెసిడెంట్. రెవ.ఎ. చిన కోటయ్య. వెల్దుర్తి ప్రెసిడెంట్. రెవ.ఎ. గురవయ్య. కారంపూడి ప్రెసిడెంట్. రెవ.ఇ. కృపారావు. రెంటచింతల ప్రెసిడెంట్.రెవ. డా!డి. ప్రభుదాస్. ఎన్నిక చేయబడ్డారు. ప్రెసిడెంట్ లందరూ.గ్రీటింగ్స్. తెలియజేశారు. అందరూ కలిసి. పల్నాడు డిస్టిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్. జయప్రకాష్ ని వారి సతీమణి పాస్టరమ్మ.విజయ సుశీలని. పెద్దలు. మాణిక్య రావు ని మార్క్.ని డేనియల్ ని. రాజాని. అభినందించి సన్మానించారు. ఇంకా. గౌరవఅధ్యక్షులు ని జనరల్ సెక్రెటర్లు ని ట్రెజరర్లుని జాయింట్ సెక్రెటర్లుని. నియోజకవర్గ%శీ%. మరియు మండలాల వారీగా ఏకగ్రీవం ఎన్నిక చేయటం జరిగింది. నియోజకవర్గస్థాయిలో. ఎంతోమంది దైవ సేవకులు విస్తృతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేవుని నామానికి మహిమ కరముగా జరిగినది.

# అడిగొప్పల యస్సీ కాలనీలో కూటమి సుపరిపాలన లో తొలి అడుగు .



**నమస్తే హైదరాబాద్ :** దుర్గి మండలం అడిగొప్పుల గ్రామం,152 వ బూత్ పరిధిలోని ఎస్సీ కాలనీ లో మండల నాయకులతో కలిసి సుపరిపాలన లో తొలిఅడుగు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాచర్ల మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ యాగంటి మల్లికార్జున రావు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల దాసు, మండల పార్టీ అధ్యక్షులు జానకి రామయ్య,యాగంటి నరేష్,మాగులురి నారయ్య,సూరే వెంకటేశ్వర్లు,ఆకుల చెన్నయ్య, మేకల రామారావు,పల్లె బుజ్జి,కొమ్ము ఆంధ్రయ,మరియు కూటమి నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అనుమానాస్పదంగా ఆడ నెమలి మృతి....

## విద్యుత్ షాక్ వల్ల ఆడ నెమలి మృతి చెందినట్లు నిర్ధారించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్...



**నమస్తే హైదరాబాద్ :** ఎల్ఐసి బిల్డింగ్ సమీపంలో మైనార్టీ కాలేజ్ వద్ద అనుమాన స్పదంగా ఆడ నెమలి మృతి. ఈ విషయం స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే నాగర్ కర్నూల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దేవరాజు డిఆర్ఓ కురుమంతి. సమాచారం మేరకు అట్టవిశాఖ సిబ్బంది వాచర్ చంద్రుడు సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన ఆడ నెమలి కరెంట్ షాక్ వల్ల మృతి చెందినట్లు నిర్ధారించారు.

# పెద్దవడుగూరు, ఎక్కలూరి అలివేలమ్మ,




**నమస్తే హైదరాబాద్ :** నీవు మా నుంచి దూరమై నేటికి మూడు సంవత్సరాలు గడుస్తున్నా మా హృదయ ఫలకాలపై చెక్కిన సజీవశిల్పం మీరావం..అనురాగానికి చిరునామా..మీహృదయం మీరు వేసిన ప్రతి అడుగు మాకు ఆదర్శం..నడిచిన ప్రతిదారి సదాశయం..చేరిన ప్రతిగమ్యం స్ఫూర్తి శిఖరం..మీరే మాకు మార్గదర్శి..ప్రేమానురాగాలతో మాఅందరికీ వెలుగునిచ్చి..

జీవనజ్యోతిగా ఆఖరివరకు దారిచూపావు.. అలసిసొ లసిపోయి. విశ్రమించిన..మీపాదాలకు మాహృదయ నివాళులు అర్పిస్తూ...మీజ్ఞాపకాలతో ముందుకుసాగుతూ...మీపవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తూ శోకతప్త హృదయాలతోమీ కుమారుడు రాము, కోడలు అరుణకుమారి వద్దురు మనమల్లు, పుల్లయ్య, కోడలు మనవడు మనవరాలు,

# వానమ్మా.. రావమ్మా..

హుజూరాబాద్/రామడుగు, జూలై 12 వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు గడిచింది. ఇప్పటి వరకు ఒక్క భారీ వర్షం కురవలేదు. దీంతో వ్యవసాయ పనులు మందకొడిగా సాగుతున్నాయి. ఎస్సారెస్పీ ఆయకట్టు కింద రైతులు మాత్రమే వరినాట్లు మొదలు పెట్టారు. మెట్ట ప్రాంతంలోని రైతులు నీళ్లు లేక వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. హుజూరాబాద్ డివిజన్‌లోని సైదాపూర్, హుజూరాబాద్, శంకరపట్నం, ఇల్లందకుంట మండలాల్లో వ్యవసాయం వర్షాధారంగానే జరుగుతుంది. ఒక్క భారీ వర్షం కురవకపోవడంతో బావులు, చెరువులు, కుంటలు నీళ్లు లేక వెలవెలబోతున్నాయి.

# ఉత్కంఠ రేపుతున్న విచారణ

ఏపీలో రాజకీయాల్ని కుదిపేస్తున్న మద్యం కుంభకోణానికి 2019 ఆగస్టు నెలలో విత్తనం పడింది. వైసీపీ పవర్లోకి వచ్చిన మూడునెలల్లోనే లిక్కర్ పాలసీని సమూలంగా మార్చి, ప్రభుత్వ ఆధ్వర్యంలోనే మద్యం అమ్మకాలు జరిపేలా 3 వేలకు పైగా దుకాణాలకు అనుమతిచ్చి, నాణ్యత, ధర, బ్రాండ్లు అన్నీ తమ ఆధీనంలోనే ఉంచుకుని.. మూడువేల కోట్లకు పైగా వెనకేసుకున్నారన్నది అభియోగం.ఈది శ్రీనివాస్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సీఐడీ, గత ఏడాది సెప్టెంబర్లో ఎఫ్ఐఆర్ రాసింది. కేసు తీవ్రతను బట్టి ఎన్టీయార్ జిల్లా సీపీ ఎస్వీ రాజశేఖర్‌బాబు నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసి మద్యం స్కామ్‌ను ముందుకు జరిపింది కూటమి సర్కార్. ఐదేళ్లలో 3 వేల 500 కోట్లు ముడుపులు తీసుకున్నట్టు ప్రాథమికంగా నిర్ధారించి, మొత్తం 11 మందిని అరెస్ట్ చేసింది సిట్. రాజ్ కెసిరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, చెరుకూరు వెంకటేష్ నాయుడు, కె. ధనుంజయ్‌రెడ్డి, పీ. క్రిష్ణమోహన్‌రెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప, దిలీప్‌కుమార్, చాణక్య.. వీళ్లందరూ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తొలి అరెస్టు జరిగిన 90 రోజుల్లోగా ప్రిలిమినరీ చార్జ్‌షీట్ దాఖలు చేయాలన్నది నిబంధన. అందుకే.. కేసు విచారణను స్పీడప్ చేసింది సిట్. మిథున్‌రెడ్డి, సజ్జల శ్రీధర్‌రెడ్డి, రాజ్ కెసిరెడ్డి సూత్రధారులుగా స్కామ్ నడిచిందని, కొందరు నగదు రూపంలో కొందరు బంగారం బిస్కెట్ల రూపంలో, కొందరు షెల్ కంపెనీల్లో పెట్టుబడుల రూపంలో ముడుపులు చెల్లించారని, ఇలా సేకరించిన పైకాన్ని ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చుకు మళ్లించారని సిట్ చెబుతోంది. కానీ.. ఇవన్నీ సిట్ రిమాండ్ రిపోర్టుల్లో చేర్చిన అంశాలు. వీటిని లీగల్‌గా ప్రూవ్ చేయడం సిట్ ముందున్న అసలు ఛాలెంజ్. డబ్బులు తీసుకున్నారు సరే ఎక్కడ ఎలా ఎప్పుడు తీసుకున్నారు అనే ప్రశ్నలకు కోర్టులో సమాధానం చెబితేనే కేసు నిలబడే ఛాన్సుంది.అటు.. లిక్కర్ కేసులో నిందితుల ఆస్తుల జప్తునకు విజయవాడ కోర్టు అనుమతి ఇచ్చింది. హైదరాబాద్ మాదాపూర్‌లోని అధాన్ డిస్టిలరీస్‌కు చెందిన బ్యాంకు ఖాతాలో ఉన్న 30 కోట్లు, లీల డిస్టిలరీస్ పేరుమీద పాండిచ్చేరిలో బ్యాంకు ఖాతాలో ఉన్న 2 కోట్ల 85 లక్షలు అటాచ్ చేసింది సిట్. ఈ నగదు మొత్తం మద్యం ముడుపుల నుంచి వసూలు చేసిందేనని ఆధారాలు కూడా సేకరించింది. గత ఎన్నికల సమయంలో చిల్లకల్లు వద్ద పట్టుబడిన 8 కోట్ల నగదు లావాదేవీలతో పోల్చి చూస్తున్నారు అధికారులు. ఇప్పటికే మొదట దశలో 30 కోట్ల రూపాయల్ని అటాచ్ చేసింది. ఏపీ లిక్కర్ స్కామ్‌లో ఇదొక కీలక పరిణామం.లేటెస్ట్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవను పది గంటలపాటు విచారించింది సిట్. గత ప్రభుత్వంలో ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేసిన రజత్ భార్గవను ఇప్పటికే రెండుసార్లు విచారించారు. మూడోసారి పిలిచి, ఇప్పటివరకు విచారించిన వారి స్టేట్‌మెంట్లు ఆయన ముందుంచి ప్రశ్నలు సంధించి వివరాల్ని రాబట్టింది. చార్జ్‌షీట్ దాఖలుకు సంబంధించి మంచి స్టఫ్‌ను రాబట్టినట్టు తెలుస్తోంది.ఇటు మాజీ ఎంపీ విజయసాయిరెడ్డికి మరోమారు సిట్ నుంచి పిలుపు వచ్చింది.

# తాగునీటి కోసం తంటాలు పడుతున్న గ్రామస్తులు



**నమస్తే హైదరాబాద్ :** బెస్తవారిపేట మండలం జెసి అగ్రహారం గ్రామంలో తాగునీటి కోసం తంటాలు పడుతున్న గ్రామ ప్రజలుసమస్య చిన్నదే అయిన రోజుల తరబడి సమస్యను పరిష్కరించకపోవడంతో అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామ ప్రజలు

గత నెల రోజుల క్రితం మంచినీటి భోరు చెడిపోవడంతో గ్రామంలోని ప్రజలు తాగునీటికి ఇక్కట్లు తప్పట్లేదు

రైతంగం ఎక్కువగా ఉన్న ఈ గ్రామంలో బోరు చెడిపోవడంతో అధికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాపోతున్న గ్రామ ప్రజలు పట్టీ పట్టనట్టు వ్యవహరిస్తున్న ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు అధికారుల పనితీరుపై పెదవి విరుస్తున్న గ్రామస్తులు త్వరతగిన గ్రామంలోని తాగునీ టి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# చలో సూర్యాపేట బిజెపి రాష్ట్ర అధ్యక్ష పర్యటన విజయవంతం చేయండి

## సంకినేని వెంకటేశ్వరరావు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు

**నమస్తే హైదరాబాద్ :** ఈనెల 14వ తేదీన రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు గారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో పర్యటించనున్న సందర్భంగా వారి పర్యటనను విజయవంతం చేయాలని కోరుతూ కోదాడ పట్టణ కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు గారు, జిల్లా ప్రబారి రాజమౌళి గారు హాజరై మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన ఎన్ రామచంద్ర రావు గారు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం అయిన తర్వాత మొదటిసారి వారి సొంత ప్రాంత అయిన సూర్యాపేట జిల్లాకు విచ్చేయుచున్న సందర్భంగా నాయకులు, కార్యకర్తలు, అందరూ రాష్ట్ర అధ్యక్షులు గారి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

ప్రతి పోలింగ్ బూత్ నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, రాష్ట్ర నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె సులోచన, కడియం రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, హనుమంతరావు, ఓరుగంటి కిట్టు, జిల్లా జనార్ధన్ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు







# వికలాంగుల కార్పొరేషన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి..





**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు సహాయ సంస్థ ఉద్యోగుల సమస్యల సత్వరమే పరిష్కరించాలని పలువురు వక్తలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఒంగోలులో ఆ సంస్థ ఉద్యోగుల రాష్ట్రస్థాయి సమావేశం శనివారంజరిగింది .స్థానిక హైదర్ క్లబ్ లో జరిగిన ఈ సమావేశానికి ఆ సంస్థ మాజీ జనరల్ ప్రధాన కార్యదర్శి కే ఈశ్వర అధ్యక్ష వహించారు. సౌత్ ఇండియా ఈపీఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎల్ మురళీకృష్ణ ముఖ్య అతిథిగా ధరి ప్రసంగించారు

ఉద్యోగుల పెన్షన్, తదితర వాటికి కృషి చేస్తానన్నారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పి కృష్ణారెడ్డి అంజిరెడ్డి ఫిరోజ్ తదితరులు మాట్లాడారు. ఉద్యోగుల వర్కింగ్ యూనియన్ కార్యదర్శి ఎస్ ఈశ్వరరావు పదవి విరమణ ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎస్ వి రమణలు సంఘ నివేదికలను సభకు వివరించారు.2010 పి.ఆర్.సి ప్రకారం వేతనాలు చెల్లించాలని ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని జీవో నెంబర్ 27 ప్రకారం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని కార్పొరేషన్ ఉద్యోగులకు 62 ఏళ్ల ఉద్యోగ విరమణ వయస్సు పంపుతల చేయాలని పెండింగ్లో ఉన్న నాలుగు డీజిలను చెల్లించాలని కోరారు. సవానంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఎన్నికల అధికారిగా కె ఈశ్వరరావు వ్యవహరించారు. అధ్యక్షుడిగా అనంతపురం జిల్లాకు చెందిన వై హనుమంత రెడ్డి ఉపాధ్యక్షుడిగా ఒంగోలుకు చెందిన కెసిహెచ్ రమణయ్య ప్రధాన కార్యదర్శిగా విజయనగరం చెందిన ఎస్ ఈశ్వరరావు ఎస్వీ రమణ ప్రాంతీయ కార్యదర్శులుగా ఏ రామచంద్రరావు చెంచులక్ష్మి మధుసూదన్ రావు అంజిరెడ్డి జాయింట్ సెక్రటరీగా శివప్రసాద్ కోశాధికారిగా డీలత్తా తో పాటు మరో తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సభ ఆనంతరం కే సి హెచ్ రమణయ్య వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

# కమ్యూనిస్టు యోధుడు దొడ్డ నారాయణ రావు మృతి బాధాకరం

## ఎర్నేని వెంకటరత్నం బాబు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రానికి చెందిన సిపిఐ నేత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, విప్లవ ధీరుడు, దొడ్డ నారాయణ రావు మృతి చాలా బాధాకరమని కోదాడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు అన్నారు. శనివారం చిలుకూరు గ్రామంలో నారాయణరావు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దొడ్డ నారాయణ రావు గారు నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ మహోన్నతమైన వ్యక్తి, 1940వ దశాబ్దంలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, పోరాట పటిమగల వీరుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి, చిలుకూరు మాజీ ఎంపీపీ దొడ్డ నారాయణరావు గారు ప్రజాసేవకే జీవితం అంకితం చేసిన వ్యక్తి నారాయణరావు అని అన్నారు. చిలుకూరు గ్రామం మరియు మండల అభివృద్ధిలో నారాయణరావు పాత్ర కీలకమన్నారు. గ్రామ సర్పంచిగా, ఎంపీపీగా,సింగిల్ విండో చైర్మన్ గా, బాధ్యతలు చేపట్టి పదవులకు వన్నె తీసుకొచ్చారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని, ఆయన జీవితకాలం కొనసాగించిన పోరాట పటిమను ఆదర్శంగా చేసుకొని నేటి యువతీ యువకులు, కమ్యూనిస్టు యోధులు, కార్యకర్తలు, నాయకులు, ఆయన ఆశయాలను కొనసాగించాలని, మరోసారి కీర్తిశేషులు దొడ్డ నారాయణ రావు గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు, కోదాడ మున్సిపల్ మాజీ వార్డు కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు, డాక్టర్ నాగబండి శ్రీనివాసరావు, డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, వేమూరి విద్యాసాగర్, రావెల కృష్ణారావు, శేషు, మరియు ప్రజలు తదితరులు పాల్గొని వారికి ఘన నివాళులు నివాళులర్పించారు.

# తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణరావు మృతి

<u>దొడ్డ నారాయణరావు సేవలు మరువలేనివి</u>

<u>ఆయన లేని లోటు పూడ్చలేనిది</u>

<u>తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన పాత్ర కీలకమైనది</u>

<u>గ్రంథాలయ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారు.</u>

<u>నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ వ్యక్తి నారాయణ రావు</u>





**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలో తెలంగాణ సాయుధం రైతాంగ పోరాట యోధుడు, ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి దొడ్డ నారాయణరావు మరణం పట్ల కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి సంతాపం ప్రకటించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆయన అందించిన సేవలు అని నిర్వచనీయమైన ఘట్టంగా మిగిలిపోతాయి అన్నారు. గ్రంథాలయ ఉద్యమంలో ఆయన పోషించిన పాత్ర వర్తమానానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతాయన్నారు. సర్పంచిగా,పిఎసిఎస్ చైర్మన్ గా,,ఎంపీపీగా, జన బాహుల్యానికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడ్డ వ్యక్తి నారాయణరావు 1940 వ దశకంలో నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, ఉమ్మడి నల్గొండ జిల్లా సిపిఐ మాజీ కార్యదర్శి, మాజీ ఎంపీపీ దొడ్డ నారాయణ రావు గారు అని అన్నారు. అదేవిధంగా కమ్యూనిస్టు పార్టీ నాయకులు, లీడర్లు ఆయన ఆశయా సాధనలు పాటించాలని కోరుకున్నారు. కార్యకర్తలు అందరూ కూడా అటువంటి నేత మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలన ఉత్తం పద్మావతి రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు లీడర్లు, దొడ్డ నారాయణ రావు గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అహ్మదాబాద్ విమాన ప్రమాద ప్రాథమిక నివేదికపై స్పందించిన కేంద్రమంత్రి..

అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై దర్యాప్తు సంస్థ ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో %-% ఏఏఐబీ ఇచ్చిన ప్రాథమిక నివేదికపై స్పందించారు కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. 'బ్లాక్ బాక్స్ డీ కోడ్ చేసి సమాచారం రాబట్టడంపై ఏఏఐబి అద్భుతంగా పనిచేసిందన్నారు. ఈ కేసులో ఎన్నో టెక్నికల్ అంశాలు ఇమిడి ఉన్నాయని. ఇది ప్రాథమిక నివేదిక మాత్రమేనని తెలిపారు. ఇప్పుడే దీనిపై తుది నిర్ణయానికి రాలేమని.. తుది నివేదిక వచ్చేవరకు వేచి చూద్దామన్నారు. అందుకే ఇప్పుడే మాట్లాడడం తొందరపాటు అవుతుంది.. అప్పుడే తుది నిర్ణయాలకు రావద్దు' అని అన్నారు రామ్మోహన్ నాయుడు. అంతేకాదు.. పైలెట్ల సంభాషణ విషయంలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో.. దేశంలో పైలట్లను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు రామ్మోహన్ నాయుడు. 'ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు సిబ్బంది మన దగ్గర ఉన్నారు. పౌర విమానాయన రంగనికి వాళ్లు వెన్నెముక లాంటివారు. ఈ రంగానికి వారే ప్రధాన వనరులు. వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం పని చేస్తుంది.' అని అన్నారు.మరోవైపు బీచ్ కారిడార్‌తో ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందన్నారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. విశాఖను ఫైనాన్షియల్ ఐటి హబ్ గా చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారన్నారు. భోగాపురం ఎయిర్పోర్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎయిర్, రోడ్, రైల్ కనెక్టివిటీతో ఉత్తరాంధ్ర రాబోయే రోజుల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు.రోజ్గార్ మేళలో 52 మందికి నియామక పత్రాల అందజేత..

విశాఖ సాగర్ మాలా కన్వెన్షన్ సెంటర్‌లో రోజ్ గార్ మేళాకు ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన 52 మంది ఉద్యోగులకు నియామక పత్రాలు అందజేసారు. ఆ తర్వాత ఆయన మాట్లాడుతూ.. రోజ్ గార్ మేళాను ప్రధాని మోదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఒక చరిత్రలా ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని.. ప్రధాని నరేంద్ర మోడీ దేశం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రధాని మోదీ నేతృత్వంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందిని..ఇప్పటికే భారత్ ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని కేంద్రమంత్రి అన్నారు.

# కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ చూపు కోల్పోతున్న ఎంతో మంది నిరుపేదలకు..

కొత్త చూపును అందిస్తున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరాల సేవలు చాలా సంతృప్తినిస్తున్నాయి...

ఐక్యత ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి ...



**నమస్తే హైదరాబాద్ :** 8వ రోజు సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన... సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి . శనివారం ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లతో కొనసాగుతున్న శిభిరం.ఐదు రోజులుగా "140 మంది కంటి" శుక్లాల పేషెంట్లకు విజయవంతంగా సర్జరీ పూర్తి.

రేపటితో పూర్తిగా ముగియనున్న ఉచిత కంటి వైద్య శిభిరం సేవలు.శనివారం కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని సి కె ఆర్ ఫంక్షన్ హాల్ లోఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

శంకర నేత్రాలయ వారిచే నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సందర్శించిన... ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సుంకిరెడ్డి కృష్ణా రెడ్డి మాట్లాడుతూ.

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గంలోని నిరుపేదలను దృష్టిలో ఉంచుకొని




గత సంవత్సర కాలంగా వెల్దండ,ఆమనగల్ పట్టణాలతో పాటు కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాలతో పెద్ద ఎత్తున పేదప్రజల కంటి సమస్యల పరిష్కారంతో పాటు,వారికి కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తు,వందల మంది నిరుపేదలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేస్తూ,అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాల పంపిణి చేస్తున్నామని...

ఇప్పటి వరకు మూడు మండలాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరాలని 20,000 మందికి పైగా సందర్శించగా వారిలో 15,000 మందికి వరకు నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా 8000 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణి చేశామని,

వీటితో పాటు 450 మంది వరకు నిరుపేదలకు ఉచితంగా కంటి శుక్లాల ఆపరేషన్లు విజయవంతంగా పూర్తిచేశామని, ఇంత పెద్ద ఎత్తున ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిభిరాలు నిరుపేదలకు కొత్త చూపునిస్తూ ముందుకు సాగుతున్నాయని

ఈ సేవలు ఇలాగే కొనసాగిస్తూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముందుకు సాగాలని తెలియజేస్తూ ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో... ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు,నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా,గణేష్,రఘు, యాదయ్య,శ్రీపతి,శేఖర్ రాఘవేందర్,శ్రీను,నాగిళ్ల శివ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డ నారాయణరావు గారి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణరావు గారి మరణం పట్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ తీవ్ర విచారణ వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి తెలియజేశారు దొడ్డ నారాయణరావు గారు తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితమైన పాత్రను నిర్వహించారని అంతేకాకుండా పిఎసిఎస్ చైర్మన్గా చిలుకూరు మండల అధ్యక్షునిగా పేద ప్రజల కోసం నిరంతరం సేవలందించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు అతని జీవించి ఉన్నంతకాలం అనేక ఒడిదుడుకులు వచ్చిన ఎర్రజెండాను వినకుండా తన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం పనిచేయడం అంటే దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాస్వామ్య లౌకిక శక్తులను ఏకం చేసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు

# విద్యార్థి దశ నుంచి క్రీడల్లో రాణిస్తే విశ్వ విజేతలు ....

## కల్వకుర్తి సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున....

**నమస్తే హైదరాబాద్ :** ఆగస్టు 3/4 తేదీల్లోహనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో జరగబోయే సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్స్ కొరకై శనివారం ఉదయం కల్వకుర్తి లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన అండర్ 14,16,18,20 బాల బాలికలు, మెన్ అండ్ ఉమెన్ విభాగాల్లో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ లో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 350 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ జిల్లాస్థాయి అథ్లెటిక్స్ సెలెక్షన్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక సర్కిల్ ఇన్ స్పెక్టర్ నాగార్జున. ఎస్సై మాధవరెడ్డి, ఎస్సై రాజశేఖర్ లు విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం క్రీడా ఎంపికలను జెండా ఊపి ప్రారంభించారు.తదనంతరం క్రీడాకారుల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో క్రీడాకారులను ఉద్దేశించి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున మాట్లాడుతూ.విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల మక్కువ పెంచుకొని క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక మానసిక దృఢత్వం తో పాటు దైనందిన జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను తట్టుకునే శక్తి సామర్థ్యాలు సిద్ధిస్తాయి.అందుచేత విద్యార్థులు పాఠశాల దశ నుంచే క్రీడల్లో పాల్గొంటూ రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిల్లో రాణిస్తూ అంచెలంచెలుగా ఎదిగి విశ్వ విజేతలుగా ఎదగాలని ఆకాంక్షించారు.క్రీడలతో స్నేహ సంబంధాలు అలవరుతాయి అలాగే శారీరక మానసిక ఉల్లాసం కలిగి క్రీడాకారులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని వారు సాధించే ప్రశంసా పత్రాలు మెడల్స్ చాలా చాలా ఉపయోగపడతాయని గుర్తు చేశారు .రాష్ట్ర , జాతీయ స్థాయిలో ప్రతిభా కనబరిచిన క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలలో స్పోర్ట్స్ కోటా ఉంటుందని తెలియజేశారు. ఓడిపోయిన క్రీడాకారులు ఏ మాత్రం నిరాశ చెందకుండా మరింత సాధన చేస్తే



వారు అనుకున్న లక్ష్యాన్ని సాధించి సమాజంలో మంచి గుర్తింపు పొందుతారని వివరించారు

ఈ కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సోలపోగుల స్వాములు,

వైస్ ప్రెసిడెంట్ బిక్షపతి, సంయుక్త కార్యదర్శులు పరశురామ్, అంజయ్య లతో పాటు సీనియర్ క్రీడాకారుడు స్కైలాబ్, ప్రకాష్, రాజేంద్రప్రసాద్ అంజి జగన్ లు పాల్గొన్నారు. వీరితో పాటు

పీ డీ లు ఎస్.ప్రసాద్ , ప్రకాష్ , మైబమ్మ , శారద , జగన్ , బాల శ్రీ, సుభాషిని, బాలయ్య . పీ ఈ టీ లు రాజేందర్, మల్లేష్

రాధిక , విజయలక్ష్మి, గోమతి, అనిత, వెన్నెల, పద్మ, మల్లేష్ లతో పాటు మాజీ క్రీడాకారులు, క్రీడాభిమానులు, క్రీడాకారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆత్మబంధువు ఉత్తమ్ మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్





**నమస్తే హైదరాబాద్ :** గిరిజనుల, పేదల పాలిట ఆత్మబంధువు మంత్రి ఉత్తమ్ అని పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోతు బుజ్జి మోతిలాల్ అన్నారు. రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి పలువురికి మంజూరైన చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. పాలకవీడు మండలం బెట్టేతండా గ్రామానికి చెందిన మాలోత్ వినోద్ కు రూ 60 వేలు, బానోతు సైదా రూ 60 వేలు, మాలోతు సరోజ రూ 37 వేలు,బండావత్ రవి రూ 35 వేలు మంజూరి కాగా పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికే కాకుండా ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా నేనున్నానంటూ మంత్రి ఉత్తమ్ సహాయ సహకారాలు అందిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాండావత్ శివాజీ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండావత్ నగేష్, మార్కెట్ డైరెక్టర్ బండావత్ శ్రీను , బాలాజీ, నాగయ్య, కిషన్, రమణ, విక్రం, వినోద్, మధు తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన కార్యకర్తలే పార్టీకి అండ

## ఏఎంసీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్



**నమస్తే హైదరాబాద్ :** పార్టీకి నిజమైన కార్యకర్తలే పార్టీకి అండ అని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పల్లపు ఎల్లయ్య భార్య పల్లపు నరసమ్మ ఇటీవల గుండెపోటుతో మరణించడంతో దశ దిశ కర్మ కార్యక్రమానికి ఉత్తమ్ పద్మావతి యువసేన ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని భర్త ఎల్లయ్యకు శనివారం అందజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారికి కుటుంబానికి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ వార్డ్ నెంబర్ పల్లపు నాగేశ్వరరావు, దేవరంగుల వీరయ్య, కుడుముల రాంబాబు, గోపాల్, జయపాల్, కొండల్ వెంకటేష్, పాల్గొన్నారు

# 95 ఏళ్ల వయస్సు.. 20కిలో మీటర్ల నడక.. బతుకుకోసం ఆ వృద్ధురాలి తపన చూడండి..



**నమస్తే హైదరాబాద్ :** కుక్కకాటుకు గురైన 95 ఏళ్ల వృద్ధురాలు రేబిస్ టీకా కోసం 20 కిలోమీటర్లు నడిచిన వెళ్లి వచ్చిన ఘటన ఒడిశా రాష్ట్రంలో వెలుగు చూసింది. రాష్ట్రంలో గత రెండ్రోజులుగా ప్రైవేటు వాహనాల డ్రైవర్లు సమ్మె నిర్వహిస్తుండడంతో.. ప్రయాణించేందుకు వాహనాలు లేక ఆమె కాలినడకన వెళ్లాల్సి వచ్చింది. వివరాళ్లలోకి వెళితే.. నువాపడ జిల్లా సీనాపల్లి సమితి శికబాహల్ గ్రామానికి చెందిన మంగల్‌బారి మోహరా(92)కు అనే వృద్ధురాలికి ఇటీవల కుక్కకరిచింది. దీంతో ఆమె పక్క ఊరైన సీనాపల్లి సీహెచ్‌సీలో చికిత్స తీసుకుంది. అయితే బుధవారం ఆమె చివరి యాంటీ-రేబిస్ ఇంజెక్షన్ తీసుకోవాల్సి ఉంది. ఇందుకోసం ఆమె సీనాపల్లికి వెళ్లాలనుకుంది. కానీ రాష్ట్రంలో సమ్మె కారణంగా వారు వెళ్లేందుకు ఏ వాహనమూ దొకరలేదు.. దీంతో ఆమె తన కొడుకుతో పాటు తన గ్రామం నుంచి నుంచి 10 కి.మీ. దూరంలోని సీనాపల్లికి కాలినడకన వెళ్లి.. అక్కడ టీకా వేయించుకున్న తర్వాత మళ్లీ నడిచే ఇంటికి వచ్చారు. ఆరోగ్యం క్షీణించి, వయసు పైబడుతున్నప్పటికీ, ఆ వృద్ధ మహిళ చేతి కర్ర, తన కుమారుడు గురుదేవ్ సహాయంతో హాస్పిటల్‌కు వెళ్లిరాగలిగింది.ఈ ఘటనపై స్పందించిన డ్రైవర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దుర్గా చరణ్ బిషి మాట్లాడుతూ.. తాము సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ.. అవసరమైన సేవలకు మాత్రం ఎలాంటి అంతరాయం కలిగించలేదని స్పష్టం చేశారు. బాధిత కుటుంబం ఈ ప్రత్యేక పరిస్థితి గురించి తమకు తెలియజేసి ఉంటే..తాము ఖచ్చితంగా వారికి అవసరమైన సహాయం అందించేవాళ్ళమని ఆయన తెలిపారు. వాహనాలు అందుబాటులో ఉన్నాయో లేదో తెలుసుకోవడం వారి కుటుంబ సభ్యుల బాధ్యత అని.. అలా చేయకుండా సంఘాన్ని నింధించడం సమంజసం కాదని ఆయన అన్నారు. ఆలా కాకపోతే వారు సహాయం కోసం అంబులెన్స్ ఫోన్ చేసి ఉండోచ్చని అన్నారు.మరోవైపు ఇదే విషయంపై వృద్ధురాలి కుమారుడు గురుదేవ్ మాట్లాడుతూ.. టీకా కోసం 108 అంబులెన్స్‌కు ఫోన్ చేయవచ్చో లేదో తమకు ఖచ్చితంగా తెలియదని.. తాము వేరే వాళ్ల దగ్గర నుంచి ద్విచక్ర వాహనాన్ని అరువుగా తీసుకున్నా కూడా దానిపై తన తల్లి కూర్చోలేకపోయేదని తెలిపాడు. తమకు వేరే వాహనం దొరకలేదు కాబట్టే కాలినడకన వెళ్లి చికిత్స చేయించుకున్నట్టు గురుదేవ్ వివరించాడు.

# అసలీ ప్రైవేట్ కేసులు అంటే ఏంటి? వాటి ఇంపాక్ట్ ఎలా ఉంటుంది

%ప్రభుత్వ అండదండలతో రెచ్చిపోతారా%ొ%! విచ్చలవిడిగా కేసులు పెడతారా%ొ%! మీరు మాపై కేసు మీద కేసు రాస్తే%ొ% మేం తప్పక ఇస్తాం రివర్స్ డోసు అంటున్నారు వైసీపీ నేతలు. చట్టబద్ధంకాని కేసులను చట్టబద్ధంగానే తేల్చుకుంటామంటూ సవాల్ చేస్తున్నారు. ప్రైవేట్ కేసులు వేసి ఓవైపు ప్రభుత్వం, మరోవైపు అధికారుల పని పడతామంటున్నారు%ొ%! అసలింతకీ ఈ ప్రైవేట్ కేసులంటే ఏంటి%ొ%? వాటి ఇంపాక్ట్ ఎలా ఉంటుంది%ొ%? ఇదే అంశం ఇప్పుడు రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది.మాజీ సీఎం జగన్ వరుస పర్యటనలపై రాజకీయ రచ్చ ఏరేంజ్‌లో అయితే నడుస్తోందో%ొ% కేసులు కూడా అదే స్థాయిలో నమోదవుతున్నాయి%ొ%! అంతకుముందు గుంటూరు, మొన్నామధ్య పల్నాడు, లేటెస్ట్‌గా బంగారుపాళ్యం పర్యటనపైనా కేసులు ఫైల్ అవ్వడం చర్చనీయాంశమైంది. జగన్ పర్యటనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు అత్యుత్సాహం ప్రదర్శించడంతోపాటు పూర్తిగా ఆంక్షలు ఉల్లంఘిస్తున్నారంటూ కేసులు మీద కేసులు నమోదవుతున్నాయి. వైసీపీ కీలక నేతలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలపైనా కేసులు ఫైల్ అయ్యాయి. అంతేకాదు పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో సింగయ్యను జగన్ కారు ఢీకొట్టిందంటూ జగన్‌పైనా కేసు నమోదవ్వడంపై భగ్గుమన్న వైసీపీ నేతలు రివర్స్ ఎటాక్‌కి రెడీ అయిపోయారు. సంబంధం లేని వాళ్లందరిపై కూటమి ప్రభుత్వం కేసులు పెడుతోందని ఆరోపిస్తున్న వైసీపీ నేతలు%ొ% తప్పు ఎవరిదైనా తమ నేతలపైనే కేసులు పెడుతున్నారంటూ ఆగ్రహిస్తున్నారు. అలాంటి వాటికి వైసీపీలో భయపడే వాళ్లు ఎవరూ లేరంటూనే%ొ% ప్రైవేట్ కేసులతో ప్రభుత్వ పెద్దలు, ప్రభుత్వ అధికారుల పని పడతామంటున్నారు. ఇక కాస్కోండి అంటూ సవాల్ విసురుతున్నారు. తమపై కక్ష కట్టిన ఏ ఒక్కరిని వదలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.వైసీపీ నేతల మాటలతో అసలీ ప్రైవేట్ కేసులంటే ఏంటి%ొ%? అవి వేస్తే ఏమవుతుందన్న అంశంపై చర్చ మొదలైంది. ప్రైవేటు కేసు వేయడం అంటే%ొ% ఒక వ్యక్తి నేరుగా కోర్టులో దాఖలు చేసే ఫిర్యాదు. సాధారణంగా, పోలీసులు ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి నిరాకరించినప్పుడు లేదా ఎలాంటి చర్యలు తీసుకోనప్పుడు బాధితులు నేరుగా కోర్టులో ప్రైవేటు కంప్లయింట్ దాఖలు చేస్తారు. ఆ తర్వాత ఫిర్యాదు చేసిన వ్యక్తి మేజిస్ట్రేట్ ముందు హాజరై తన ఇబ్బందులేంటో చెప్పాల్సి ఉంటుంది. ప్రభుత్వాధికారులు ఎందుకు కేసు ఫైల్ చేయలేదో క్లారిటీ కూడా ఇవ్వాలి. ఇక ఇరువర్గాల వాదనల అనంతరం కోర్టు తీర్పునిస్తుంది. అయితే పక్కా ఆధారాలు, తమవైపు ఎలాంటి తప్పులేదనుకున్నప్పుడు మాత్రమే ఈ ప్రైవేట్ కేసులు వేయడానికి సిద్ధమవుతారు. ఇప్పుడు వైసీపీ నేతలు కూడా మేం సిద్ధమంటున్నారు. మొత్తంగా%ొ% ప్రైవేట్ కేసులు వేసే విషయంలో వెనక్కి తగ్గేదేలే అంటున్నారు వైసీపీ నేతలు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్న వారికి చట్టబద్ధంగానే శిక్ష పడేలా చేస్తామంటున్నారు. మరీ వైసీపీ అన్నట్లుగానే ప్రైవేట్ కేసులు వేస్తుందా%ొ%? లేక మాటలతోనే సరిపెడుతుందా%ొ%? అన్నది తేలాంటే కాస్త ఆగాల్సిందే.

# సినిమా



## పూజా పాపనే డామినేట్ చేసిన ఈ నటుడెవరో తెలుసా?

కోలీవుడ్ సూపర్ స్టార్ నటించిన తాజా చిత్రం కూలి. లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్ లో తెరకెక్కుతోన్న ఈ యాక్షన్ ఎంటర్ టైనర్ లో అక్కినేని నాగార్జున, ఆమిర్ ఖాన్, ఉపేంద్ర తదితరులు ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి మోనికా' అనే సాంగ్ రిలీజైంది. ఈ పాటలో స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే తన సూపర్బ్ డ్యాన్స్ తో ఆడియెన్స్ ను మెస్మరైజ్ చేసింది. పూజతో పాటు మోనికా సాంగ్ కూడా ఇప్పుడు నెట్టింట బాగా ట్రెండ్ అవుతోంది. అయితే పూజా హెగ్డే కంటే ఇదే పాటలో ఆమెతో కలిసి డ్యాన్స్ చేసిన నటుడి గురించి ఎక్కువగా మాట్లాడుకుంటున్నారు. అతను పూజను బాగా డామినేట్ చేశాడని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక్కపాటతోనే ఇంతలా ఫేమస్ అయిపోయిన అతను మరెవరో కాదు మలయాళ స్టార్ నటుడు సౌబిన్ షాహిర్.

ఓటీటీల్లో మలయాళ సినిమాలు చూసే ఆడియెన్స్ కు సౌబిన్ షాహిర్ గురించి బాగా తెలిసే ఉంటుంది. చైల్డ్ ఆర్టిస్టుగా కెరీర్ ప్రారంభించిన అతను ఆ తర్వాతి కాలంలో ప్రొడక్షన్ కంట్రోలర్, అసిస్టెంట్ డైరెక్టర్‌గానూ పనిచేశాడు. కొన్ని సినిమాలకు సహాయ దర్శకుడిగానూ వర్క్ చేశాడు. ఇదే సమయంలో నటనపై ఆసక్తి పెంచుకున్నాడు. మొదట చిన్న చిన్న పాత్రలు చేయడం మొదలు పెట్టాడు. అలా 2018 రిలీజైన 'సుదాని ఫ్రమ్ నైజీరియా' మూవీతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు సౌబిన్. ఈ సినిమాలో నటనకుగాను కేరళ రాష్ట్ర చలనచిత్ర పురస్కారం అందుకున్నాడీ ట్యాలెంటెడ్ యాక్టర్.

కుంబలంగి నైట్స్, ఆండ్రాయిడ్ కుంజప్పన్, రోమాంచమ్ తదితర సినిమాలతో మలయాళంలో స్టార్ నటుడిగా మారిపోయాడు సౌబిన్ షాహిర్ . ఇక గతేడాది 'మంజుమ్మల్ బాయ్స్' చిత్రంతో పాన్ ఇండియా ఫేమస్ అయిపోయాడు. ఇదే సినిమాతో నిర్మాతగానూ సక్సెస్ అందుకున్నాడు సౌబిన్. ఇప్పుడు కూలీ సినిమాతో మరో సారి పాన్ ఇండియా రేంజ్ లో అదృష్టం పరీక్షించుకునేందుకు రెడీ అవుతున్నాడు. కాగా కూలీ సినిమా కోసం దాదాపు 7-8 మూవీస్‌ని వదులుకున్నాడు సౌబిన్ షాహిర్. అందుకు తగ్గట్టుగానే ఈ మూవీలో అతని పాత్ర పవర్ ఫుల్ గా ఉండనుందని తెలుస్తోంది. మోనికా పాటలో సౌబిన్ స్టెప్పులు తెగ వైరల్ అవుతున్నాయి. పూజా హెగ్డే కంటే ఇతడి డ్యాన్సే బాగుందని కితాబిస్తున్నారు. మరి మూవీ రిలీజ్ తర్వాత సౌబిన్‌కి ఇంకెంత క్రేజ్ వస్తుందో చూడాలి.



## ఇక సెలవు.. ముగిసిన 'కోట' అంత్యక్రియలు..

సినీ ప్రముఖులు, అభిమానులు, కళాకారులు, కుటుంబ సభ్యుల అశ్రు నయనాల మధ్య ప్రముఖ నటుడు కోట శ్రీనివాసరావు అంత్యక్రియలు ముగిశాయి. జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. అంతకు ముందు ఫిల్మ్‌నగర్‌లోని కోట శ్రీనివాసరావు నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర జరిగింది. ఇందులో సినీ ప్రముఖులతో పాటు అభిమానులు పాల్గొని కోటకు నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యుల సమక్షంలో పెద్ద మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు నిర్వహించారు.

ప్రధాని మోడీ నివాళి..

అంతకు మందు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కోట శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపారు. సోషల్ మీడియా వేదికగా నివాళి అర్పించారు.. ' కోట శ్రీనివాసరావు గారి మరణం బాధాకరం. ఆయన సినీ ప్రతిభ, బహుముఖ ప్రజ్ఞకు గుర్తుండిపోతారు. తరతరాలుగా ప్రేక్షకులను తన అద్భుతమైన ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. సామాజిక సేవలో కూడా ఆయన ముందంజలో ఉన్నారు మరియు పేదలు మరియు అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడానికి కృషి చేశారు. ఆయన కుటుంబానికి, అసంఖ్యాక అభిమానులకు నా సంతాపం. ఓం శాంతి' అంటూ ట్వీట్ చేశారు ప్రధాని మోడీ.

సుమారు 800 సినిమాల్లో నటించి మెప్పించిన కోట శ్రీనివాసరావు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఆయన ఆదివారం (జులై 13) ఉ



దయం ఫిల్మ్‌నగర్‌లోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు కోట భౌతిక కాయాన్ని సందర్శించారు. నటుడికి ఘనంగా నివాళులు అర్పించారు.



## నాగార్జున, జూనియర్ ఎన్టీఆర్ కాంబోలో మిస్సైన క్రేజీ మూవీ ఇదే!




చిత్ర పరిశ్రమలో మల్టీస్టారర్ హవా కొనసాగుతుంది. ప్రస్తుతం స్టార్ హీరోలు ఒకే సినిమాలో నటిస్తూ తమ అభిమానులను ఎంటర్టైన్ చేస్తున్నారు. ఇక గతంలో కూడా చాలా మంది స్టార్ హీరోలు మల్టీస్టార్ గా నటించి మంచి క్రేజీతో పాటు బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకున్నారు. అయితే ఈ మధ్య నాగార్జున, ధనుష్ కాంబోలో వచ్చిన కుభేర మూవీ సూపర్ హిట్ అందుకుంది. ఈ క్రమంలోనే ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది. అది ఏమిటంటే? నాగార్జున జూనియర్ ఎన్టీ ఆర్ కాంబినేషన్‌లో ఓ క్రేజీ మూవీ మిస్సైందంటనాగార్జు చాలా మల్టీస్టారర్ సినిమాల్లో నటించారు. ఈయన నటించిన మల్టీస్టార్ సినిమాలన్నీ చాలా వరకు బ్లాక్ బస్టర్ హిట్ అయ్యాయి. అయితే టాలీవుడ్ లో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఓ సినిమాలో నాగార్జు, తారక్ నటించాల్సి ఉండేదంట.




Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..